ప్రజాశక్తి

గురువారం 9 మే 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

- ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న మోడీని గద్దె దించక తప్పదు
- సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి
- సిపిఎం మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఐ గుంటూరు ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బహిరంగ సభ

మాట్లాడుతున్న సీతారాం ఏచూరి.. ఇన్‌సెట్‌లో కె.రామకృష్ణ, మస్తాన్‌వలి

అభ్యర్థులు జంగాల అజయ్‌కుమార్, జొన్నా శివశంకరరావుతో అభివాదం చేస్తున్న సీతారాం ఏచూరి

మాట్లాడుతున్న పి.మధు

ప్రజాశక్తి-తాడేపల్లి

దేశ వ్యాప్తంగా ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. మతతత్వ ఎజెండాతో దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మోడీని గద్దె దించాలన్నారు. ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం తాడేపల్లి పట్టణంలోని నెహ్రూబొమ్మ సెంటర్‌లో బహిరంగ సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షతన నిర్వహించారు. సీతారాం ఏచూరి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీకి, బిజెపి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా జరిగిన పోలింగ్‌లో ఎన్నికల సరళి అదే తెలియజేస్తుందని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడలిజం కొనసాగాలంటే బిజెపిని ఓడించక తప్పదన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన న్యాయవ్యవస్థ, మీడియాపై తీవ్ర దాడులు జరుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మెజారిటీగా హిందువుల ఓట్లు పొందడానికి మత ఘర్షణలు సృష్టిస్తున్నారని, దేశ ఐక్యతకు, సమగ్రతకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ పేరుతో రాష్ట్రంలో బుల్డోజర్ రాజకీయాలు నడుపుతున్నారని, ప్రశ్నించిన మేధావులు, జర్నలిస్టులు, దేశభక్తులను జైల్లో పెట్టారని విమర్శించారు. ఢిల్లీ, జార్ఖండ్ ముఖ్యమంత్రులను అరెస్టు చేసిన ఈడి ఇంతవరకు ఛార్జిషీటు దాఖలు చేయలేదన్నారు. మోడీ పాలనలో న్యాయం అన్యాయమైందని, పౌర హక్కులు భక్షించబడుతున్నాయని చెప్పారు. కార్పొరేట్లు లాభాలు పోగేసుకోవడానికి ప్రధాని మోడీ సహకారం అందిస్తున్నారని చెప్పారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు బిజెపి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. మోడీ పదేళ్ల పాలనలో రూ.16 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలు రద్దు చేశారని తెలిపారు. దేశ సంపదను లూటీ చేసి ధనికులను మరింత ధనికులను చేస్తున్నారని, పేదలు మరింత పేదలు అవుతున్నారని చెప్పారు. దేశంలో 42 శాతం యువజనులు డిఎస్‌సి పూర్తి చేసి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారని తెలిపారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న విధానాల వల్ల రెండు రాజ్యాలు కనబడుతున్నాయని, ఒకటి ధనికుల రాజ్యం అయితే, మరొకటి పేదల రాజ్యమని చెప్పారు. మణిపూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో మహిళలపై, దళితులు, మైనార్టీల మీద దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. రాష్ట్రంలోని గవర్నర్లు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. తమిళనాడు, బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు తలుపు తట్టాల్సి వచ్చిందని చెప్పారు. బిజెపి వల్ల రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలకు నష్టమని, ఇప్పటికైనా కళ్ల ▶ 2లో

సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఎన్నికలాధికారి

పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్‌కు అనుమతి లేదు

- అనుమతి లేకుండా పోలీసులూ వెళ్లకూడదు
- ఎన్నికల సిబ్బంది, యంత్రాంగంతో సమీక్షలో పల్నాడు జిల్లా ఎన్నికలాధికారి, ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతి ఉండదని, ప్రిసైడింగ్ అధికారి, మైక్రో అబ్జర్వ్‌కు మాత్రమే ఫోన్‌కు అనుమతి ఉంటుందని పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. ఎన్నికల పరిశీలకులు, కేంద్ర బలగాలు, పోలీస్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక సమస్యలు, వివాదాల ▶ 2లో

అమరావతి రైతుల నిరాశ

విజయవాడ పర్యటనలో రాజధానిపై స్పందించని ప్రధాని మోడీ 2లో

మిగిలింది మూడ్రోజులే!

పగలు ప్రచారం-రాత్రి మంత్రాంగం - జోరుగా మద్యం, డబ్బు పంపిణీలో నేతల తలమునకలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఉధృతంగా జరుగుతోంది. మరో మూడురోజుల్లో ప్రచార పర్వం ముగియనుంది. దీంతో అభ్యర్థులు ఇంటింటి ప్రచారం, వీధుల్లో సభలు, సమావేశాలు,ఆత్మీయ భేటీలను వేగిరపర్చారు. ఎండ తీవ్రత వల్ల అభ్యర్థులు ఉదయం ఏడు గంటల కల్లా గ్రామాలు, వార్డుల్లోకి పరుగులు పెడుతున్నారు. ఎండ తీవ్రతవల్ల మధ్యాహ్నం 2 గంటల నుంచి నాలుగు గంటల మధ్య కొంత మంది విశ్రాంతి తీసుకుంటున్నారు. రాత్రి 10 గంటల తరువాత ప్రచారం ముగించుకుని ఆ తరువాత సామాజిక వర్గాలు, కుల సంఘం నాయకులతో మంతనాలు చేస్తున్నారు. ప్రత్యర్థుల కదలికలను గమనిస్తూ పలు ఎత్తుగడలను రూపొందిస్తున్నారు. టిడిపి, వైసిపి విచ్చలవిడిగా డబ్బు పంపిణీ, మద్యం కొనుగోలుకు ప్రాధాన్యత ఇస్తుంది. గ్రామాల్లో ప్రభావితం చేసే నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు వారి వివిధ రూపాల్లో ఆశలు చూపిస్తున్నారు. డబ్బు,మద్యం పంపిణీ విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్నారు. కొంతమందికి గృహోపకరణాలకు సంబంధించిన కూపన్లు అందిస్తున్నారు. సర్వేల పేరుతో ఓటర్ల బ్యాంకు ఖాతాలను తీసుకుని నగదు బట్వాడా చేస్తామని నమ్మిస్తున్నారు. వైసిపి అభ్యర్థులయితే గత మార్చిలో వివిధ సంక్షేమ పథకాలకు సిఎం జగన్ విడుదల చేసిన నిధులు రాక అసంతృప్తిగా ఉన్న మహిళలను బుజ్జగించేందుకు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వచ్చేనెల మొదటి వారంలోనే నిధులు మీ ఖాతాల్లో జమచేస్తామని నమ్మబలుకుతున్నారు. అలాగే ఓటర్లకు ▶ 2లో

గుంటూరులో ఏసీ కాలేజీ వద్ద ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద సిబ్బందికి కమిషనర్

గుంటూరు జిల్లాలో 5,076 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బంది కోసం నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్‌లో బుధవారం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 5,076 ఓట్లు పోలయ్యాయి. వీటిలో లాంలోని చలపతి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఏర్పాటు చేసిన తాడికొండ ఫెసిలిటేషన్ కేంద్రంలో 462, మంగళగిరి నియోజకవర్గానికి సంబంధించి నిర్మలా హైస్కూల్ ఫెసిలిటేషన్ కేంద్రంలో 1088, పొన్నూరుకు సంబంధించి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఫెసిలిటేషన్ కేంద్రంలో 426, తెనాలికి సంబంధించి శ్రీరావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హైస్కూల్ ఫెసిలిటేషన్ కేంద్రంలో 442, ప్రత్తిపాడుకు ▶ 2లో

'మా జీతాలు ఇప్పించండి'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్: జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బందులు పెడు తున్నారని తమకు జీతాలు ఇప్పించాలని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు తహశీల్దార్ ఉషాకు బుధవారం వినతిపత్రం అందజేశారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి,పాకాలపాడు, లక్కరాజు గార్లపాడు, తాళ్ళూరు తదితర గ్రామాలకు చెందిన 14 మంది నిరుపేద, దళిత మహిళలు మాట్లాడుతూ తాము గత ఇరవై ఏళ్ల నుండి సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్య శాలలో కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. వివిధ కాంట్రాక్టుల కింద పని చేసిన తమకు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, ఐదు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నామని అన్నారు. సంబంధిత కాంట్రాక్టు దగ్గర నుండి జీతాలు ఇప్పిం చాలని తహశీల్దార్‌కు వివరించారు. రూ.16వేలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.12 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని వివరించారు. ఈ విషయమై అడిగితే పిఎఫ్ కట్ చేశామని చెపుతున్నాడని, ఇంతవరకు పిఎఫ్ ఖాతాల వివరాలను చెప్పలేదని అన్నారు. తమకు జీతాలు ఇప్పించాలని తహ శీల్దార్‌కు మొరపెట్టు కున్నారు.

ఉపాధి హామీ కూలీకి పాము కాటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండలం మాచవరానికి చెందిన ఉపాధి హామీ కూలి కొండా జయమ్మ మంగళ వారం పంట పొలంలో కాలువ బాగుచేసే పనులకు వెళ్లిన క్రమంలో ఆమెను పాము కాటు వేసింది. ఈ విషయాన్ని గమనిం చిన తోటి కూలీలు ఆమెను నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

మిగిలింది మూడ్రోజులే!

(మొదటి పేజీ తరువాయి)

నగదు పంపిణీకి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసుకుంటున్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల పోలింగ్ సందర్భంగా ఆయా కేంద్రాల వల్ల టిడిపి,వైసిపి ఉద్యోగులకు నేరుగా సొమ్ముపంపిణీ చేస్తున్నా స్వాడ్ టీమ్‌లు ఏమాత్రంపట్టించుకోవడం లేదన్న విమర్శలు వచ్చాయి. జిల్లాలో మంగళగిరి, వినుకొండ, పెదకూరపాడు, తెనాలి, గుంటూరు పశ్చిమ, చిలకలూరిపేట, గురజాల, నియోజకవర్గాల్లో ప్రలోభాల పర్వం ఎక్కువగా ఉంది. ఈనియోజకవర్గాలపై ఎన్నికల సంఘం నిఘా కూడా అధికంగా దృష్టి పెట్టినా ఎవరికి వారు వారు రెండో కంటికి తెలియకుండా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. అభ్యర్థులు తమ అనుచరుల ద్వారా 100 మంది ఓటర్లను మ్యానేజ్‌చేయగలిన వారిని ఇట్టే ఆకర్షిస్తున్నారు. గంపగుత్తగా తమకే ఓట్లు వేయాలని మీకేం కావాలో చెప్పండని బేరసారాలు చేస్తున్నారు. ఆత్మీయ సమావేశాల పేరుతో కులాల వారీగా ఓటర్లను ఆకర్షిస్తున్నారు. గత 20 రోజులుగా ప్రచారంలో పాల్గొనేందుకు రాజకీయ కూలీలను ఎంపిక చేసుకుని ఏరోజు కూలి ఆ రోజు రాజకీయ ముఠా మేస్త్రీలకు అప్పగిస్తున్నారు.సంబంధిత మేస్రీ తన కమిషన్ తీసుకుని మిగతాసొమ్ము కూలీలకు పంచుతున్నారు.మద్యం పంపిణీకి గత నెలల్లోనే అభ్యర్థులు సంబంధిత దుకాణాలనుంచిభారీగా నిల్వలు కొనుగోలు రహస్యస్థావరాలకు తరలించారు. ఎక్సైజ్ అధికారులు అడపాదడపా దాడులు నిర్వహించారు.కొద్ది మంది అనుచరులు ,పార్టీ కార్యకర్తలు, రాజకీయ కూలీలతో కలిసి బృందాలుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో ఎంపి అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, కిలారి రోశయ్య, జంగాల అజయ్‌కుమార్ ప్రచారం ఉధృతం చేశారు. నర్సరావుపేట లోక్‌సభలో లావు శ్రీకృష్ణదేవరాయులు, పి.అనిల్‌కుమార్, అలెగ్జాండర్ సుధాకర్, ఆయా నియోజకవర్గాల్లో అసెంబ్లీ అభ్యర్థులంతా తమ ప్రాంతాల్లో ప్రచారంలో నిమగ్నం అయ్యారు. టిడిపి తరుపున పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, వైసిపి నుంచి సిఎం జగన్, వామపక్షాల నుంచి సీతారాం ఏచూరి, బి.వి.రాఘవులు, వి.శ్రీనివాసరావు, కె.నారాయణ, కె.రామకృష్ణ ప్రచారంలో పాల్గొన్నారు. .జనసేన తరుపున పవన్ కల్యాణ్, బిజెపినుంచి ప్రధాని మోడీ, ఇతర నాయకులు ప్రచారానికి హాజరు అయ్యారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగియనుండటంతో అసెంబ్లీ అభ్యర్థులు ఇప్పటి వరకూ అసలు సందర్శించని గ్రామాలను సందర్శిస్తున్నారు.

ఇండియా అభ్యర్థులను గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

తెరవాలని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు సూచించారు. మోడీ తీసుకొచ్చిన దుర్మార్గపు చట్టాలు అన్నింటినీ పార్లమెంట్ వేదికగా టిడిపి, వైసిపి బలపరుస్తున్నాయని విమర్శించారు. స్వచ్ఛమైన రాజకీయాలను బలపర్చాలని పిలుపునిచ్చారు. 400 పార్లమెంట్ సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని చెబుతున్న మోడీకి ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా రూ.లక్షల కోట్ల అవినీతి చేసిన మోడీ అవినీతిని అంతం చేస్తామని చెప్పడం శోచనీయమన్నారు.

రాష్ట్రంలో పాలకవర్గాల విధ్వంసం

పి.మధు, కె.రామకృష్ణ

రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్న పాలకవర్గ పార్టీలను మార్చాలని ప్రజలు భావిస్తున్నారని రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు అన్నారు. ఢిల్లీ, ఝార్ఖండ్ సిఎంలను జైల్లో పెట్టిన కేసుల మాదిరే జగన్‌పైనా కేసులున్నా ఆయన బయట తిరగడానికి కారణం ఆయన మోడీకి అనుకూలంగా ఉండడమేనన్నారు. చంద్రబాబు, పవన్ మోడీ పల్లకీ మోస్తున్నారని దుయ్యబట్టారు. 2014, 2019 ఎన్నికల్లో రామ జన్మభూమి, బాబ్రీ మసీదు, పుల్వామా ఘటనలను అడ్డు పెట్టుకుని బిజెపి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడా పరిస్థితి లేదని చెప్పారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలను ఓడించాలని కోరారు. ల్యాండ్ టైటిల్ యాక్టు రైతులకు ఇబ్బందికరమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య, వేములపల్లి శ్రీకృష్ణ, నిమ్మగడ్డ రామ్మోహనరావు లాంటి ఉత్తమ ప్రజా ప్రతినిధుల వారసులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో మద్యం, డబ్బు వెదజల్లుతున్నారని, డబ్బున్న వారికే పోటీ చేసే అవకాశం తప్ప సామాన్యులకు పోటీ చేసే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని రక్షించడానికి ముందుకు వచ్చిన ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కమ్యూనిస్టులు గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటారని చెప్పారు.

గుంటూరు ఎంపి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాద రాజ్యాంగం తీసుకొస్తానంటున్న బిజెపిని, దానికి మిత్రులుగా ఉన్న పార్టీలను ఓడించాలని కోరారు. పేదల జీవనం సజావుగా సాగాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలన్నారు. మంగళగిరి సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ సిఎం నివాసం ఉంటున్న ప్రాంతంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, భూగర్భ డ్రైనేజీ తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. తాడేపల్లిలో పెద్దఎత్తున మురుగు నిల్వ వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని ఆందోళన వెల్లిబుచ్చారు. తాడేపల్లిలో పేదలకు 20 వేల ఇళ్లు వేయించిన చరిత్ర ఎర్రజెండాదేనన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రూ.400 ఉన్న సిలిండర్ ధరను రూ.1100కు పెంచారని, ఎన్నికల సందర్భంగా రూ.200 తగ్గించారని, మళ్లీ పెంచుతారని చెప్పారు. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా అదే దోవలో ఉన్నాయన్నారు. ప్రజలు కొనుగోలు చేయలేని విధంగా నిత్యావసర సరుకుల ధరలు పెంచారన్నారు. ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిష్టి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను చట్టసభలకు పంపాలని కోరారు. కరోనా కాలంలో లక్షలాది మంది చనిపోవడానికి మోడీ కారణం కాదా? అని ప్రశ్నించారు. పాశం రామారావు మాట్లాడుతూ మోడీ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. మతతత్వ మోడీ పాలనలో భారతదేశం ప్రమాదంలో పడిందన్నారు. గుంటూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్‌కె మస్తాన్‌వలి మాట్లాడుతూ అబద్ధాల కోరు మోడీ అని విమర్శించారు. ఇప్పటివరకు జరిగిన మూడు విడతల ఎన్నికల్లో బిజెపి ఓటమి స్పష్టమని తెలియడంతో మోడీ అభద్రతా భావంలోకి వెళ్లిపోయారన్నారు. సిపిఎం నాయకులు డి.శ్రీనివాసకుమారి మాట్లాడుతూ తాడేపల్లిలో టిడిపి, వైసిపి ఓటుకు రూ.4 వేలు చొప్పున పంపిణీ చేస్తున్నాయని విమర్శించారు. ఓటర్లను ప్రలోభపెట్టి ఓట్లు అభ్యర్థించడం సరికాదన్నారు. ఈ ప్రాంతంలో ప్రజల కోసం పోరాడింది, ప్రాణాలు త్యాగం చేసింది వామపక్ష పార్టీలేనని స్పష్టం చేశారు. ముందుగా వక్తలను సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు వేదికగా మీదకు ఆహ్వానించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎం.సూర్యారావు, పి.మురళీకృష్ణ, రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, కె.శివరామకృష్ణయ్య, మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, రూరల్ కార్యదర్శి ఎం.జ్యోతిబసు, దుగ్గిరాల మండల కార్యదర్శి జె.బాలరాజు, నాయకులు ఎం.పకీరయ్య, పి.బాలకృష్ణ, వి.రాణి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దర్శనపు సామ్యేలు, వామపక్ష శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభు త్వంపై కర్ణాటక కాంగ్రెస్ ప్రచురించిన నయవంచన పుస్తకాన్ని సీతారాం ఏచూరి ఆవిష్కరించారు. ప్రజానాట్య మండలి కళాకారులు తమ కళారూపాలను ప్రదర్శించారు.

పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్‌కు అనుమతి లేదు

(మొదటి పేజీ తరువాయి)

కారణంగా రీపోలింగ్‌కు అవకాశం లేకుండా చూడ్డమే ముఖ్యకర్తవ్యమన్నారు. జిల్లాలో జరుగుతున్న కొన్ని ఘర్షణలు, వివాదాలు అప్పటికప్పుడు జరుగుతున్నవే గాని ముందస్తు ప్రణాళికలతో జరిగేవి కాదన్నారు. పెత్తందారీ సామాజిక తరగతులకు చెందినవారు నిమ్న కులాల వారిని పక్కన ఉంచడం వంటి అంశాల్లో ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో 1929 పోలింగ్ కేంద్రాలకుగాను 557 కేంద్రాలు సమస్యాత్మకమైనవని, వీటిల్లో మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించాల్సి ఉందని చెప్పారు. ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటేసేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాకు 18 కంపెనీల కేంద్ర బలగాలు వచ్చాయని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులకు సెక్టార్ అధికారుల ఫోన్ నంబర్లు, క్విక్ రెస్పాన్స్ టీముల ఫోన్ నంబర్లు, అవసరమైన వారి ఫోన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా కరపత్రాలు అందించాలని చెప్పారు. పోలింగ్ అధికారి సాయంత్రం 5.55 గం గంటలకు పోలింగ్ కేంద్రం నుండి బయటకు వచ్చి 6 గంటలకు గేటును మూసేస్తారని ప్రచారం చేయాలని చెప్పారు. ఈ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. బందోబస్తుపై జిల్లా ఎస్పీ బిందుమాధవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తుతోపాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గానికి ఒక స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. బందోబస్తుకు 4700 పైగా సిబ్బందిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి పోలీసులు వెళ్లాలంటే ప్రిసైడింగ్ అధికారి అనుమతి తప్పనిసరన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న సిబ్బందెవరూ కేంద్రాన్ని వదిలి బయటకు రాకూడదన్నారు. సమీక్షలో సుమిత్ కుమార్, జార్జ్ జోసఫ్, గౌతమ్, బూరె సర్వేశ్వరనరేంద్ర, శ్రీహరి ప్రతాప్‌సాయి, అజిత్ సింగ్, నియో జకవర్గ రిటర్నింగ్ అధికారులు ఎశ్యాం ప్రసాద్, రమాకాంత్‌రెడ్డి, సుబ్బారావు, శ్రీరాములు, సరోజినీ, నారద ముని, మురళీకృష్ణ, 18 కంపెనీల కమాండెంట్లు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో 5,076 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూల్‌లో 394, గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ ఉమెన్స్ కళాశాల ఫెసిలిటేషన్ కేంద్రంలో 1595, గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించి ఆంధ్రా క్రిస్టియన్ కాలేజీ ఫెసిలిటేషన్ కేంద్రంలో 669 పోస్టల్ బ్యాలెట్లు పోలయ్యాయి. దీంతో మొత్తం 5వ తేది నుండి 8వ తేదీ వరకూ నాలుగు రోజులపాటు జరిగిన పోస్టల్ బ్యాలెట్‌లో 20755 ఓట్లకుగాను 18,811 ఓట్లు పోల్ అయ్యాయి.

గుంటూరు తూర్పులో 97.6 శాతం పోస్టల్ బ్యాలెట్లు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఏసీ కాలేజీలో గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్‌లో బుధవారం 669 ఓట్లు పోలయ్యాయి. సచివాలయ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో ఇప్పటి వరకూ నాలుగు రోజులపాటు జరిగిన పోలింగ్‌లో మొత్తం 2714 ఓట్లు పోలయ్యాయి. వీటిలో గుంటూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించి 2241 ఓట్లు ఉండగా, ఇతర జిల్లాలకు సంబందించిన ఓట్లు 473 ఉన్నాయి. గుంటూరు తూర్పులో ఫారం 12 దరఖాస్తు చేసుకున్న 2778 మందిలో ఇప్పటి వరకూ 97.6 శాతం సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ గురువారం కూడా పోస్టల్ బ్యాలెట్ గడువు పెంచటంతో మిగిలిన వారు కూడా ఓటు వినియోగించుకునే అవకాశం ఉంది. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

గుంటూరు వెస్ట్‌లో 82.36 శాతం పోస్టల్ బ్యాలెట్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బందికి స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌కు బుధవారం సిబ్బంది పెద్ద సంఖ్యలో వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే మొదటి మూడు రోజులు పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో సౌకర్యాల లేమిపై ఉద్యోగ సంఘాలు, ఓటర్ల నుండి పెద్ద ఎత్తున విమర్శలు రావటంతో నాల్గవ రోజు కొన్ని సౌకర్యాలు మెరుగుపరిచారు. కౌంటర్లు పెంచటంతో ఓటింగ్ కొంత సులభమైంది. పోలింగ్ కేంద్రాన్ని ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మొదటి మూడ్రోజులు సౌకర్యాలపై ఫిర్యాదులు వచ్చాయని, అయితే వాటిని కొన్నింటిని మెరుగుపరిచారని అన్నారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవటం అభినందనీయమన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ తీరును పర్యవేక్షించారు.

పశ్చిమ నియోజకవర్గంలో 5751 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల ఉండగా బుధవారం 1595 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా ఇప్పటి వరకూ మొత్తం 4737 మంది ఓటు వేశారు. దీంతో 82.36 శాతం పోలింగ్ నమోదైంది. పోలైన ఓట్లలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించినవి 2341, జిల్లాలోని ఇతర ఆరు నియోజకవర్గాలకు సంబంధించినవి 1535, ఇతర జిల్లాలకు చెందినవి 861 ఉన్నాయి.

నూతన ఆశాలకు సెల్‌ఫోన్లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో కొత్తగా నియమించిన ఆశా కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. నరసరావుపేటలోని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం ఈ ఫోన్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి వారికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి, డిపిహెచ్‌ఎన్‌ఒ సురేఖ, డిసిఎమ్ నందిగం సురేష్ పాల్గొన్నారు.

భూములను దోచుకునేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్: ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల భూములను చెరబట్టేందుకే జగన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారని ప్రత్తిపాటి పుల్లారావు ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక రాగన్న పాలెం,శుభాని నగర్,గుండయ్యా తో ట తదితర ప్రాంతాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారంలో బుధవారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూములు, క్రైస్తవుల భూములు, వక్ఫ్ భూములు, అటవీ భూములను దోచుకోవడానికే జగన్‌రెడ్డి ఈ చీకటి చట్టం తెచ్చారన్నారు. అందుకనే కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామని చంద్రబాబు స్పష్టంగా చెప్పారన్నారు. శ్రీకృష్ణదేవరాయలు సోదరి, విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ రుద్రమదేవి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీలకు చెం దిన 27 పథకాలు రద్దు చేశారన్నారు. ఉప ప్రణాళిక నిధుల నుంచి చర్చిల వరకు అనేక పథకాలు రద్దు చేశారని అన్నారు. చివరకు అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి పేరు మార్చి తన పేరు పెట్టుకున్నారని దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో దొంగనాటకాలతో ఓట్లు వేయించుకున్న మంత్రి రజని మంచి నీళ్ల లేకుండా, కరెంట్ లేకుండా, కాల్వలు తీయకుండా, దోమల మందు కొట్టకుండా, చౌక డిపో బియ్యం అందకుండా, ఇసుక అందకుండా దోచిన కాడికి దోచేసుకుని గుంటూరు పారిపోతే ఇక్కడి

సమస్యలు ఎవరు పరిష్కరించాలని ప్రశ్నించారు. పేదవారికి జగన్ ఒక సెంటు స్థలం ఇచ్చారని.. ఇల్లు కట్టుకోవడానికి అనువైనది కూడా కాదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇచ్చి మంచి ఇల్లు నిర్మిస్తామన్నారు. కులాలు, వర్గాలు, పార్టీలు, వివక్ష లేకుండా అన్ని వర్గాల కోసం ఏ నాయకుడు పాటుపడతారో ఆలోచించి ఓటేయాలని ప్రజలను కోరారు. రాగన్నపాలెం,శుభాని నగర్ తదితర వార్డుల్లో రోడ్ షో నిర్వహించారు.

క్రిమినల్ కేసుల డిక్లరేషన్

(రిట్ పిటిషన్ (సివిల్) నెం. No.536 of 2011 (Public Interest Foundation & Others & Union Govt. of India & Anr) లో సెప్టెంబర్ 25, 2018 న ఆదరణీయ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి) అభ్యర్థి పేరు, చిరునామా : **పోలుబోయిన అనీల్ కుమార్**
తండ్రి లేట్. పోలుబోయిన తిరుపాలయ్య,
26-1-1591, బి-బ్లాక్, ఇస్కాన్ సిటీ,
ఇస్కాన్ మందిరం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్.

రాజకీయ పార్టీ పేరు : **యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ**
ఎన్నిక పేరు : **లోక్‌సభ - 2024**
పార్లమెంటరీ నియోజకవర్గం పేరు : **నరసరావుపేట**

పై తెలిపిన ఎన్నికలో ఒక అభ్యర్థిగా నేను పోలుబోయిన అనీల్ కుమార్, నా నేర చరిత్రకు సంబంధించి ప్రజలకు సమాచారం అందజేసే నిమిత్తం ఈ క్రింది వివరాలు ప్రకటిస్తున్నాను.

	విచారణలో ఉన్న క్రిమినల్ కేసులు			క్రిమినల్ నేరాల్లో శిక్షపడిన నేరాల వివరాలు	
క్రమ సంఖ్య	కోర్టుపేరు	కేసు నంబరు, ప్రస్తుత స్థితి	సంబంధిత చట్టాలు, సెక్షన్‌లు నేరం వివరాలు క్లుప్తంగా	కోర్టు పేరు, తీర్పు ప్రకటించిన తేది	నేరాల వివరాలు, విధించిన శిక్ష
1.	In the court of Hon'ble Special Judge Court for trail of cases relating to elected MPs and MLAs, Vijayawada	CC No. 69/2018, Case Pending	U/s.143, 341, 188 r/w149 IPC (Protesting for special status to Andhra Pradesh)	Not Applicable	Not Applicable

ఇట్లు
పోలుబోయిన అనీల్ కుమార్
నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, శ్రీ సాయిటవర్స్, అశోక్‌నగర్, విజయవాడ-7.
ఎఫ్.ఎ. నెం. 562/2023

బిట్వీన్ :
టాటా ఎఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున మేనేజర్, విజయవాడ మరియు ఇంకొకరు .... అప్పిలెంటు
మరియు
విజయకుమార్ చింతలపూడి .... రెస్పాండెంటు

ప్రతివాదికి నోటీసు :
విజయకుమార్ చింతలపూడి, తండ్రి : వెంకటేశ్వర్లు, డోర్ నెం. 4-414, పిడుగురాళ్ల, గుంటూరుజిల్లా.

పైన ఉదహరించిన అప్పిలెంట్స్, గుంటూరుజిల్లా వినియోగదారుల కమిషన్, సి.సి. నెం. 67/2020 ది. 25-5-2023 వెలువరించిన తీర్పుపై, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ నందు పై నెంబరు గల అప్పీలుని దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలు నోటీసు మీకు పంపినప్పటికీ మీరు అందుకోనందున, పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా సదరు రాష్ట్ర కమిషన్ వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 23-5-2024వ తేదీ ఉదయం 10-30 గం. లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషన్, విజయవాడ నందు మీరు స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున విచారణ జరుగును.

డి.రవికిరణ్, న్యాయవాది,
సూర్య అపార్ట్‌మెంట్స్, మొగల్‌రాజపురం,
విజయవాడ-5201010.
సెల్ : 9440152690

వైస్ ఎంపిపి టిడిపిలోకి

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ బాషా తన అనుచరులతో కలిసి బుధవారం టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు దేశం - జనసేన -బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఆహ్వానించారు.

Order 21 Rule 54 NOTICE
IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE:: GUNTUR
E.P.No.10/2023 in OS No. 138/2016

Between:
Samayamatula Sridhar. ....DHR
And
Gudiseva Nagini. ....JDR

To,
Gudiseva Nagini, W/o.Satya Prakash, D/o.Meduri Sitapathi Rao, R/o.Etukuru(Vil), Guntur Rural Mandal, Guntur Dist.

పై నెంబరు ఇ.పి.లోని ఆర్డర్ 21 రూలు-54 జప్తు పిటీషను దిగువ షెడ్యూలు ఆస్తిని జప్తు నిమిత్తం దాఖలు చేయగా సదరు పిటీషన్ లో జె.డి.ఆర్.అయిన మీకు నోటీసులు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు. కావున వాయిదా రోజు అనగా **ది.28-06-2024**న **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Schedule: Guntur Dt. & Sub-Dist, Guntur Rural(Md),Etukuru Grama Panchayat, Etukuru(Vil), D.No. 138/D is being bounded by **East:**Property belongs to JDR, **South:** Property sold by Alla Veeraiah to others, **West:**Circar Road, **North:**Road left as passage for Bullock Carts from the property of JDR in the Eastern side.within the above boundaries a shed in an extent of Ac.0.42 Cents.

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్, డి.హెచ్.ఆర్ .తరపు న్యాయవాది ,
రవీంద్ర నగర్,గుంటూరు, సెల్: 9849084816

ప్రకటన
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : వినుకొండ
ఐ.ఎ.నెం765/2022 ఐ.ఎ నెం. 766/2022 & ఐ.ఎ నెం.767/2022 ఓ.ఎస్.నెం. 151/2018,

బిట్వీన్:
సానాల పుల్లయ్య ....వాది
&
ఇంకోల్లు మమ్మద్ ఖాసిం మరియు ఇతరులు ..... ప్రతివాదులు

టు.
1. ఇంకోల్లు నాగూర్ వలి ఆర్-3
తండ్రి లేటు మమ్మద్ ఖాసిం, మసీద్ బజారు, వినుకొండ . 2. షేక్ ఫరీద్ బి, భర్త కరిముల్లా, గర్రె వారి వీది, వినుకొండ. ఆర్ - 5

పై నెంబర్ పిటిషన్ లోని ఆర్-3 & ఆర్-5 కరెస్పాండెంట్లుకు శ్రీ వినుకొండ కోర్టు వారి ద్వారా ఎన్నిపర్యాయములు నోటీసులు జారి చేసిననూ, మీరు నోటీసు తీసుకొనని కారణముచే శ్రీకోర్టువారి ఉతర్వుల ప్రకారం ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 17-05-2024న ఉదయం 10:30 ని॥ లకు మీరు స్వయముగా గాని మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు హాజరు కావలెనని మీకు ఈపత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. మీరు గాని శ్రీ వినుకొండ కోర్టు వారి ముందు హాజరు కానియడల శ్రీ కోర్టువారు ఇందుపై నెంబరు దావాలోని పిటీషనర్లకు పరోక్షముగా తీర్పు ఇవ్వగలరని మీకు తెలియజేయడమైనది.

(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 07-05-2024

బత్తుల రమేష్
9866408593
అనమునమూడి అజయ్ బాబు
9440863275
న్యాయవాదులు, వినుకొండ.

FORMAT C-1
(FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPERS & TV)
DECLARATION ABOUT CRIMINAL CASES
as per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP(civil) No. 532 of 2011 (Public interest foundation other Vs Union INDIA #another)

Name and Address of Candidate : **MADDULA RADHA KRISHNA ,**
#26-331, SUBBAIAH THOTA,
Chilakaluripet Town & Mandalam
Palnadu Dt
Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of the Election: **GENERAL ELECTION 2024** (Legislative Assembly of Andhrapradesh)
Name of the constituency : **96-CHILAKALURIPET**
I, **MADDULA RADHA KRISHNA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

A. PENDING CRIMINAL CASES

SL.No.	Name of court	Case no	Status of case	Sections of act concerned and brief description of offence(s)
1	2ND CLASS MAGISTRATE COURT CHILAKALURIPET	STC NO. 577/ 2022 IN Cr.NO.124/2020	SUMMONS OF ACCUSED IS PENDING	U/S 188,270,271,OF IPC, SEC.51 (B) OF DISASTER MANAGEMENT ACT 2005, SEC-3 OF EPIDEMIC DISEASES ACT -1897 SEC:188 OF IPC, Disobedience to an order lawfully promulgated by a public servant if such disobedience obstruction annoyance or injury to person lawfully employed, if such disobedience cause danger to human life ,health or safety etc. Sec270 OF IPC :- malignantly doing any act known to be likely to spread infection of any disease dangerous to life

B. DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl.no.	Name of court &date(s)of order (s)	Description of offence(s)&punishment imposed	Maximum punishment imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Format C-1
(Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **BOLLA VEERANJANEYULU S/O. BRAHMAIAH**
R/o H NO : 4-47,Inumella , Ipur, Palnadu
Dist., Andhra Pradesh ,Pin.522 661

Name of Political Party: Independent
(Independent candidates should write "Independent 'here)
Name of Election: **Member of Legislative Assembly**
Name of Constituency: **99 - Vinukonda AC**

I, **Bolla Veeranjaneyulu** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offences(s)
1.	JCJC Vinukonda	Crime no 120/2019 of Ipur PS.cc no 16/2020	Pending	U/s.323 of IPC
2.	JCJC Vinukonda	Crime NO 70/2021, Of Ipur PS, C NO 232/2021	For Trail	U/s.353,506 IPC
3.	JCJC Vinukonda	Crime No 117/2023of IPur PS CC NO 43/2024.	Pending	U/s.323,324,R/w 34 of IPC

(B) Details about case of Conviction for Criminal Offences : **NIL**

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed.

In the case of election to council of state or election to legislative council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/- **Bolla Veeranjaneyulu.**

ప్రజాశక్తి

www.prajasakti.com

గుంటూరు జిల్లా

పల్నాడు జిల్లా

కుంచనపల్లి ప్రచారంలో జొన్నా

మంగళగిరిలో

తాడేపల్లిలో

ప్రజల కోసం పోరాడే ఎర్ర జెండాను గెలిపించండి

కుంచనపల్లి ప్రచారంలో సిపిఎం మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

పేద ప్రజల కోసం పోరాడే ఎర్ర జెండాను గెలిపించాలని, సిపిఎం మంగళగిరి శాసనసభ అభ్యర్థి జొన్న శివశంకరరావు అన్నారు. బుధవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి మదర్ తెరిసా నగర్ లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీలైన సిపిఎం సిపిఐ కాంగ్రెస్ పార్టీల నాయకులు ఎన్నికల విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జొన్న శివశంకరరావు మాట్లాడుతూ పేదల ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాల, రైతాంగ, కార్మిక సమస్యలపై నిరంతరం వామపక్ష పార్టీలు పోరాడుతున్నాయని అన్నారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన తనకు ఓట్లు వేయాలని ఆయన ఓట్ల అభ్యర్థించారు. గుంటూరు సిపిఐ పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ కు కంకి, కొడవలి గుర్తుపైన ఓట్లు వేయాలని అన్నారు. దేశాన్ని దోచుకు తింటున్న బిజెపి పార్టీతో జతకట్టిన తెలుగుదేశం, జనసేన తొత్తు పార్టీ అయినా వైసిపి పార్టీని ప్రజలు ఓడించాలన్నారు. సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ దేశంలో పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన మతోన్మాద బిజెపిని గద్దె దించడమే ఇండియావేదిక లక్ష్యమని అన్నారు. ఇండియా కూటమి వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ కే సలీం మాట్లాడుతూ మతోన్మాద బిజెపి దేశానికి ప్రమాదకారి అని అన్నారు. ప్రజా సంక్షేమం మరిచి, దేశాన్ని దోచుకుతుంటున్న బిజెపిని ఓడించడమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రానున్న ఎన్నికలలో బిజెపిని గద్దె దించి ఇండియా వేదిక సుపరిపాలన ప్రజలకు అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే నళిని కాంత్, నాయకులు బి ముత్యాలరావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, సిపిఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, నాయకులు తుడిమెళ్ళ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : జొన్న శివశంకర్, గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గల ముఠా కార్మికులను, భావన నిర్మాణరంగ కార్మికులను కలిసి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు గుర్తు సుత్తి కొడవలి నక్షత్రానికి, గుంటూరు పార్లమెంటుకు కంకి కొడవలి గుర్తులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్టణ నాయకులు ఎస్ కోటేశ్వరావు, ఎస్ నరసింహారావు, కే హనుమంత్ రెడ్డి, టి హేమ సుందర్రావు, ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆటో స్టాండ్లో ఆటో కార్మికులను కలిసి సిపిఎం అభ్యర్థికి ఓటేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ మోటారు వాహనాల చట్టం వలన రవాణా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 21 తీసుకురావడం వలన వాహనాలపై పెనాల్టీలు పెరిగిపోతున్నాయని అన్నారు. రవాణా కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఇండియావేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి శ్రీరాములు, రాజా, రమేష్, ఏ నికల్సన్, షేక్ కాజా, ఎం సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం తాడేపల్లి, ఉండవల్లిలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ప్రకాష్ నగర్లోని సుందరయ్య ప్రెస్ కాలనీ, శివదుర్గాపురం, రామయ్య కాలనీ, జగ్జీవనరావ ్కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.దుర్గారావు, ఎస్ఎం బాషా, శౌరి, బి.యేషయ్య, తులసమ్మ, సుశీల, రాజ్యం, శారద, శివ, రవణయ్య ,ప్రసాద్ మల్లీశ్వరి పాల్గొన్నారు. ఉండవల్లిలో ఇంటింటికీ బ్యాలెట్ నమూనా పత్రాలను పంపిణీ చేశారు. గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన వచ్చింది. కార్యక్రమంలో సిపిఎం నేతలు వల్లభాపురం వెంకటేశ్వరరావు, టి.బక్కిరెడ్డి, జొన్నా దినేష్, జొన్నా రాజేష్, జొన్నా సురేష్, ఓలేటి రమేష్, దాసరి దుర్గామల్లేశ్వరరావు, తాడికొండ వాసు, గాజుల సురేష్ పాల్గొన్నారు.

మంగళగిరిలో

తాడేపల్లిలో

గెలిపిస్తే ప్రజాసేవకే ఎక్కువ సమయం కేటాయిస్తా

ఇక్కుర్తి ప్రచారంలో టిడిపి అభ్యర్థి డాక్టర్ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

30 ఏళ్లకు పైగా వైద్య వత్తిలో అందించిన సేవలు తనకు ఎంతో సంతృప్తినిచ్చాయని రాజకీయంగా ప్రతి ఒక్కరికి సమ న్యాయం పేదలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు రాజకీయాలలోకి వచ్చానని తనను గెలిపిస్తే ప్రజా సేవకే ఎక్కువ సమయం కేటాయిస్తానని డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో బుధవారం డాక్టర్ చదలవాడ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి మేనిఫెస్టో వివరించి టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని గెలిపించాలని ఆయన కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యపడుతుందని రానున్న ఎన్నికలలో వైసిపి పతనం ఖాయమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. టిడిపి నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, తెలుగుయువత, ఐటిడిపి ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగాల అజయ్‌కుమార్‌ను గెలిపించండి

ప్రజాశక్తి-గుంటూరు :ఇండియా వేదిక బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ సిపిఐ నాయకులు బుధవారం గుంటూరులోని ఆనంద్‌పేట, గొసులు కొండలరావు నగర్, ఆజాద్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి, నాయకులు రావుల అంజిబాబు, షేక్. మహమ్మద్ జైద్, ఎస్.కె.వలి పాల్గొన్నారు.

గుంటూరులో ప్రచారం చేస్తున్న సిపిఐ నాయకులు

కెఎస్ఎం పాఠశాలను పరిశీలిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

సమస్యాత్మక కేంద్రాలు ఎస్‌పి పరిశీలన

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి తుషార్ డూడి బుధవారం పరిశీలించారు. తెనాలిలో ఏర్పాటు చేయనున్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు మారిసు పేటలో చెంచురామానాయుడు ఉన్నత పాఠశాల, చెంచుపేటలో కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఎన్నికల నియమావళి ఆదేశాలు అనుసారం సమస్యాత్మక ప్రదేశాలను ముందుగానే గుర్తించి పోలింగ్ కేంద్రాలవద్ద స్థానిక నిర్వాసితులకు ఎన్నికల నియమ నిబంధనలను వివరించాలని, అవసరమైనచోట్ల అదనపు పోలీసు బలగాల ను మోహరించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను తప్పితే ఇతరులను అనుమతిం చకూడదని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల మేరకు బూత్ లెవెల్ ఏజెంట్లు కు అనుమతులు లేవన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగే ఏర్పాట్లు చేయాలని తెనాలి డిఎస్పి ఎం రమేష్ కు ఆదేశాలు జారీ చేశారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలి

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టల్ బ్యాలెట్ వేస్తున్న ఉద్యోగుల కోసం సౌకర్యాలు మెరుగుపర్చాలని ఎపిజెఎసి జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మిని కలిసి పోస్టల్ బ్యాలెట్‌లో ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువ ఓటర్లు ఉన్నందున వారికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. పోలింగ్ బూత్‌లు, హెల్ప్ డెస్కులు సరిపడినన్ని లేకపోవటంతో గంటల తరబడి క్యూలో నిల్చోవటం, ఎవరు ఏ బూత్‌లో ఓటు వేయాలో సరైన అవగాహన కల్పించకపోవటం వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మంగళవారం త్రాగునీరు కూడా సరిపడా ఏర్పాటు చేయలేదన్నారు. దీనిపై ఆర్ఒ స్పందించి కౌంటర్లు పెంచామని, ఇతర ఉద్యోగులకు అసౌకర్యం లేకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఆర్‌ఒను కలిసిన వారిలో ఎపి జెఎసి జిల్లా కన్వీనర్ శెట్టిపల్లి సతీష్‌కుమార్, జిల్లా నాయకులు బి.ఆదిలక్ష్మి, బసవలింగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఒను కలిసిన ఎపి జెఎసి నాయకులు

సజావుగా హోమ్ ఓటింగ్ : ఆర్‌ఒ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : బుధవారం 8 టీమ్స్ ద్వార నమోదు చేసుకున్న వారి నుండి హోమ్ ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మీడియాతో తెలిపారు. 85 సంవత్సరాల పైబడిన వారు, 40 శాతం పైబడి అంగవైకల్యం కల్గిన వారు 162 మంది వారి ఇళ్ళ వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వీడియోగ్రఫీ సమక్షంలో ఏర్పాటు చేసిన 8 టీమ్స్ బుధవారం వారి ఇళ్ళ వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను పూర్తి చేసినట్లు వివరించారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియ గురువారం కూడ కొనసాగుతుందన్నారు.

4వ రోజు ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి - మాచర్ల : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 4వ రోజు బుధవారం ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం 1,020 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో 544 మంది అత్యవసర సర్వీసుల వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. 247 మంది ఇతర జిల్లాల వారు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. మంగళవారం 405 మంది ఓటింగ్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. బుధవారం 227 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,443 మంది ఓటు హక్కుని వినియోగించుకున్నట్లు తెలిపారు.

రేపు నరసరావుపేటలో టిడిపి అధినేత చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటిస్తారని నరసరావుపేట నియోజకవర్గం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పల్నాడు బస్టాండ్ కూడలిలో ప్రచార రథం పై నుండి ప్రసంగిస్తారని నియోజకవర్గ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

Format C-1

(Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &OrsVs. Union of India &Anr.)

Name and address of Candidate: **Dr.ARAVINDA BABU CHADALAVADA**

S/o Mohana Rao R/o House No.12-10-37, Prakash Nagar, Narasaraopet, Palnadu District, Andhra Pradesh, 522 601

Name of Political Party: **Telugu Desam Party** Name of Election:**Member of Legislative Assembly**

Name of Constituency: **97- Narasaraopet AC**

I, Dr.AravindaBabuChadalavada (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of The Court	Case No. and dated	Status of case(s)	Sections (s) of Acts concerned and brief description of offence(s)
1.	1st AJCJ Narasaraopet	F.I.R No. 141/2023 Dt.17-07-2023 Narasaraopet Rural PS	Investi gation	U/s.147, 148, 307, 324,354 r/w149 of IPC Rioting, Rioting armed with deadly weapons, Attempt to murder, Voluntarily causing hurt by dangerous weapons or means, Assault or criminal force to woman with intent to outrage her modesty r/w Common Object.
2.	1st AJCJ Narasaraopet	F.I.R No. 53/2023 Dt.16-03-2023 Narasaraopet Rural PS	Investi gation	U/s.447,323,506 r/w 34 of IPC Criminal trespass, Voluntarily causing hurt, Unlawful Assembly, Criminal intimidation r/w Common intention.
3.	1st AJCJ Narasaraopet	F.I.R No.39/2023 Dt.23-02-2023 Narasaraopet Rural PS	Investi gation	U/s.188,143,341,353,290 r/w 34 of IPC Disobedience to order duly promulgated by Public Servant, Unlawful Assembly, Wrongful Restraint, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty, Public nuisances in cases of not otherwise provided for r/w Common intention.
4.	1st AJCJ Narasaraopet	F.I.R No.162/2023 Dt.19-09-2023 Narasaraopet I Town PS	Investi gation	U/s.341, 353 r/w149 of IPC Wrongful Restraint, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty r/w Common Object.
5.	1st AJCJ Narasaraopet	F.I.R No. 159/2023 Dt.11-09-2023 Narasaraopet I Town PS	Action Dropped	U/s.151Cr. P.C., Arrest to prevent the commission of Cognizable Offences.
6.	1st AJCJ Narasaraopet	F.I.R No. 158/2023 Dt.09-09-2023 Narasaraopet I Town PS	Action Dropped	U/s.151Cr. P.C., Arrest to prevent the commission of Cognizable Offences.
7.	1st AJCJ Narasaraopet	F.I.R No. 203/2023 Dt.11-09-2023 Narasaraopet II Town PS	Action Dropped	U/s.151Cr. P.C., Arrest to prevent the commission of Cognizable Offences.
8.	1st AJCJ Narasaraopet	F.I.R No. 81/2023 Dt.22-03-2023 Narasaraopet II Town PS	Investi gation	U/s.143,341 r/w 149 of IPC Unlawful Assembly, Wrongful Restraint r/w Common Object.
9.	1st AJCJ Narasaraopet	F.I.R No.356/2022 Dt.03-11-2022 Narasaraopet Rural PS	Investi gation	U/s.447,427,506 r/w 34 of IPC Criminal Trespass, Mischief, Criminal Intimidation r/w Common intention.
10.	1st AJCJ Narasaraopet	F.I.R No. 172/2022 Dt.30-05-2022 Narasaraopet Rural PS	False Referred	U/s.435 IPC Sec.3(2) (iii) of SC ST (POA) Amendment Act, Mischief by fire or explosive e substance with intent to cause damage to the property belonging to a member of Schedule Caste or Schedule Tribe.
11.	1st AJCJ Narasaraopet	F.I.R No.112/2022 Dt.23-04-2022 Narasaraopet Rural PS	Investi gation	U/s.341,143,353,509 r/w 149 of IPC Wrongful Restraint, Unlawful Assembly, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty, word gesture or act intended to insult the modesty of woman, r/w Common Object.
12.	1st AJCJ Narasaraopet	F.I.R No.25/2022 Dt.15-01-2022 Narasaraopet Rural PS (C.C.No. 898/2022)	Summons stage	U/s.120-B, 153A, 341, 353,509 r/w 149 of IPC and Sec.3 of PDPP Act Criminal conspiracy, Promoting enmity between different groups on ground of religion, race, place of birth etc., Wrongful Restraint, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty, word gesture or act intended to insult the modesty of woman, r/w Common Object and Mischief causing damage to the public property.
13.	1st AJCJ Narasaraopet	F.I.R No. 100/2022 Dt.06-06-2022 Narasaraopet I Town PS (C.C. No. 413/2023)	Summons stage	U/s.341, 143, 188 r/w 149 of IPC Wrongful Restraint, Unlawful Assembly, Disobedience to order duly promulgated by Public Servant r/w Common Object.
14	1st AJCJ Narasaraopet	F.I.R No. 52/2022 Dt.06-04-2022 Narasaraopet I Town PS (C.C.No. 871/2022)	Summons stage	U/s.153A, 323, 506 r/w 34 of IPC Promoting enmity between different groups on ground of religion, race, place of birth etc., Voluntarily causing hurt, Criminal Intimidation r/w Common intention.
15	1st AJCJ Narasaraopet	F.I.R No. 208/2022 Dt.17-12-2022 Narasaraopet II Town PS (C.C.No. 489/2023)	Summons stage	U/s.143, 341 r/w 149 of IPC Unlawful Assembly, Wrongful Restraint, r/w Common Object.
16	1st AJCJ Narasaraopet	F.I.R No. 232/2021 Dt.25-08-2021 Narasaraopet II Town PS (C.C.No. 199/2021)	Summons stage	U/s.143, 341, 353 r/w 149 of IPC Unlawful Assembly, Wrongful Restraint, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty, r/w Common Object.
17	1st AJCJ Narasaraopet	F.I.R No. 189/2020 Dt.16-06-2020 Narasaraopet Rural PS (C.C. No.475/2020)	Summons stage	U/s.188, 279 of IPC and Sec.2 EDA, 51 OF DM Act. Disobedience to Order duly promulgated by Public Servant, Rash driving or riding on a public way and Refuses to comply with Government order.
18	1st AJCJ Narasaraopet	F.I.R No. 129/2020 Dt.31-08-2020 Narasaraopet I Town PS (C.C.No.579/2020)	Summons stage	U/s.120-B, 188, 269 of IPC Criminal conspiracy, Disobedience to order duly promulgated by Public Servant, Negligent act likely to spread infection of disease dangerous to life.
19	1st AJCJ Narasaraopet	F.I.R No.21/2020 Dt.22-01-2020 Narasaraopet I Town PS (C.C.No.123/2020)	Summons stage	U/s.188, 341 r/w 149 of IPC Disobedience to order duly promulgated by Public Servant, Wrongful Restraint r/w Common Object.
20	1st AJCJ Narasaraopet	F.I.R No. 18/2020 Dt.20-01-2020 Narasaraopet I Town PS	Action Dropped	U/s.151 Cr. P.C., Arrest to prevent the commission of Cognizable Offences.
21	2ndAJCJ Narasaraopet	F.I.R No.132/2020 Dt.04-08-2020 Nekarikallu PS	Investi gation	U/s.188, 268 r/w 290 of IPC & Sec. 51 of DM Act, 2005 Disobedience to order duly promulgated by Public Servant, Public nuisance r/w Public nuisances in cases of not otherwise provided for and Refuses to comply with Government order.
22	1st AJCJ Narasaraopet	F.I.R No.100/2019 Dt.13-04-2019 Narasaraopet II Town PS (C.C.No. 14/2021)	Summons stage	U/s.143, 341, 188 r/w 149 of IPC &Sec. 131(1)(a) of RP Act 1951 Unlawful Assembly, Wrongful Restraint, Disobedience to order duly promulgated by Public Servant r/w Common Object and disorderly conduct in or near polling stations.

(B) Details about case of Conviction for Criminal Offences : **NIL**

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed.
NOT APPLICABLE			

Sd/- (Dr. Aravinda Babu Chadalavada
97 - Narasaraopet Assembly Constituency

జెవివి పీపుల్స్ మేనిఫెస్టో ఆవిష్కరణ

ప్రజాశక్తి - యడ్లపాడు

జనవిజ్ఞాన వేదిక రూపొందించిన పీపుల్స్ మేనిఫెస్టో బుక్‌లెట్‌ను మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ స్కూల్లో బుధవారం ఆవిష్కరించారు. జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం, సైన్సు అండ్ టెక్నాలజీ, పర్యావరణం, నీటి వనరులు, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణం, విద్యారంగంపై శ్రద్ధ చూపే, చిత్తశుద్ధి గల నాయకులను ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.బుజ్జిబాబు, స్థానిక అధ్యక్షులు సిహెచ్.సృజన, ఎస్.కాళిదాసు, బ్రహ్మం మాస్టారు పాల్గొన్నారు.

బూటకపు హామీలతో జగన్ మోసం : కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బూటకపు హామీలతో ప్రజలను దగా చేసిన జగన్మోహన్‌రెడ్డికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కూటమి తరుపున సత్తెనపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని భృగుబండ, కందులువారిపాలెం గ్రామాల్లో ఆయన నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు భార్య మేఘనతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. 98 శాతం హామీలను అమలు చేశామని ప్రజలను మోసం చేసిన జగన్మోహన్‌రెడ్డిని ఓడించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యమని, తనతోపాటు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు.

యడ్లపాడులో పుల్లారావు ప్రచారం

ప్రజాశక్తి - యడ్లపాడు: అసైన్డ్, అటవీ, వక్ఫ్, క్రైస్తవుల భూములను దోచుకోవడానికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చారని ఎన్‌డిఎ కూటమి తరుపున చిలకలూరిపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. నరసరావుపేట టిడిపి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు సోదరి రుద్రమదేవితో కలిసి యడ్లపాడులో మంగళవారం రాత్రి ప్రచారం చేశారు. తమకు ఓట్లేసి కూటమిని అధికారంలోకి తేవాలని కోరారు.

విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు : పిఆర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూలులో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతోంది. బుధవారం కంప్యూటర్‌పై అవగాహన కల్పించారు. కంప్యూటర్ పరిణామాలు, సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ కె.శ్రీనివాస్ పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో యడ్లపాడు అభివృద్ధి కమిటీ సభ్యులు కె.రాంబ్రహ్మం, ఎ.వంశీ, పి.ఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు ఎస్.కాళిదాసు, స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్.సృజన పాల్గొన్నారు.

కేసుల కేసుల మద్యం.. కట్టల కట్టల డబ్బు

యథేచ్ఛగా పంపిణీ చేస్తున్న అధికా, ప్రతిపక్షాలు - కనిపించని తనిఖీలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పోలింగ్ తేదీ దగ్గర పడే కొద్దీ ఎన్నికల వేడితో పాటు అధికార,ప్రతి పక్ష పార్టీలు డబ్బు, మద్యం పంపిణీ కూడా పెరిగింది. ఎండా కాలంలో ప్రజల ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయక కేవలం ఓట్లు దండుకోవడం కోసం ప్రచారానికి వెళ్లే ప్రతి రాజకీయ పార్టీ కార్యకర్తకు సాయంత్రానికి మద్యం, డబ్బును తమ నాయకుల ద్వారా పంపిణీ చేస్తున్నారు. అయితే అధికార యంత్రాంగం సరైన తనిఖీలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయిలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 239. ఇందులో నాదెండ్ల మండలంలో 57, యడ్లపాడు మండలంలో 57, చిలకలూరిపేట రూరల్ గ్రామాలకు సంబంధించి 51, చిలకలూరి పేట పట్టణంలో అన్ని వార్డులు కలుపుకుని 74 ఉన్నాయి. ప్రతిపక్షం వారైతే పోలింగ్ కేం ద్రానికి రెండు కేసుల మద్యం, ఐదు వేల రూపాయలు చొప్పున, గ్రామాల్లో అయితే నాలుగు మద్యం కేసులు పంపిణీ చేస్తున్నారు. ఆయా చోట్ల రాజకీయపార్టీ కార్యాలయం కనుక ఉంటే పదివేల రూపా యల డబ్బులు, రెండు కేసులు మందు అదనంగా పంపిణీ చేస్తున్నట్లు సమాచారం.

అధికార పార్టీ నాయకులు గతంలో ఆయా ప్రాంతాల్లో పర్యటించే సమ యంలో అప్పుడు మాత్రం గ్రామాల్లో అయితే ఒక లక్ష రూపాయలు,పట్టణంలో వార్డుల్లో ప్రచారానికి వెళ్లే వారికి ఆయా నాయకుల ద్వారా రూ.50 వేలు ఇచ్చే వారు. ఈ మొత్తం నుంచే భోజనాలు, ఎవరికైనా ఇవ్వాల్సిన డబ్బులు,ఇతర ఖర్చు లకు వెచ్చించాలి. అదనంగా ఆయా ప్రాం తాల్లో మగవారికి మద్యం పంపిణీ చేసే వారు. ప్రస్తుతం పట్టణ,గ్రామాల్లో పోలిం గ్ కేంద్రానికి 10,15 మంది కార్య కర్త లను ఎంపిక చేసి వారికి మే 13వ తేదీన ఎన్నికలు అయిపోయే వరకూ కాం ట్రాక్టు పద్ధతిలో రూ.15 వేలు, 2 కేసుల మద్యం ఇస్తున్నట్లు సమాచారం. ఈ పదిహేను వేల రూపాయలను ఐదు వేలు చొప్పున మూడు దఫాలుగా ఇస్తారు. ఇప్పటికే రెండు దఫాలు ఇచ్చేశారు. ఏప్రిల్ 28,30 తేదీల్లో ఒకసారి, మే 2,3 తేదీల్లో రెండో సారి ఇచ్చారని, మిగిలిన మొత్తాన్ని మే 10న ఇస్తారని సమాచారం.

ఎక్కడా కనిపించని తనిఖీ అధికారులు

తనిఖీ అధికారులు ఎక్కడా కంపిం చడం లేదు. ప్రస్తుత ప్రభుత్వం హయాం మొదట్లోనే ఎక్సైజ్ శాఖను రెండు విభా గాలు విభజించి ఇక్కడ ఉన్న శాఖను నరసరావుపేట బ్రాంచ్‌లో కలిపారు. దీంతో, మద్యానికి సంబంధించి ఇక్కడ ప్రత్యేక తనిఖీలు చేసే అధికారులు లేరు. రెండో విభాగం స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ కిందకి పాత కార్యాలయాన్ని మార్చి, మండలానికి ఒక కానిస్టేబుల్ చొప్పున ముగ్గురు కానిస్టేబుళ్లతో పాటు ఒక ఎస్ఐ మాత్రమే ఇక్కడ ఉన్నారు. ఆ ముగ్గురు కానిస్టేబుళ్లు ప్రస్తుతం పని భారంతో ఉన్నట్లు వారే చెబుతున్నారు. ఇసుక లారీ లను, ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్లలో అప్పజెప్పడమే మాత్రమే తమ డ్యూటీ అని చెబుతున్నారు.

ప్రజా వ్యతిరేక బిజెపిని, పొత్తు పార్టీలను ఓడించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రజా వ్యతిరేక బిజెపిని, దాని పొత్తు పార్టీలను ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థుల్ని గెలిపించాలని ఇండియా వేదిక బలపరిచిన సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చుక్కా చంద్రపాల్ కోరారు. సత్తెనపల్లి పట్టణం, మండలంలోని పాకాలపాడు, రెంటపాళ్ల, ఫణిదం గ్రామాల్లో ఆయన సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. జీఎస్టీ పేరుతో ప్రజల నుండి రూ.కోట్లు దోచుకుని, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుతున్న బిజెపిని తిరస్కరించాలని కోరారు. మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన పార్టీలను, అప్రకటిత మిత్రపక్షంగా ఉన్న వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. తనతోపాటు నరసరావుపేట ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, నాయకులు ఎం.నరసింహారావు, సిపిఐ నాయకులు ఇర్మియా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.జ్ఞాన్‌రాజ్‌పాల్, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు కె.ఆనంద్ బీసీ నాయకులు ఎం.శంకర్, సిపిఎం నాయకులు బి.రామారావు, డి.మేరమ్మ, సిహెచ్.లక్ష్మీనారాయణ, ఆర్.పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ నాయకులు ఎస్.మోహనరావు, జె.శేఖర్, జక్రియా పాల్గొన్నారు.

కంకణాలపల్లి హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రశాంతంగా హోమ్ ఓటింగ్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్ మొదటి రోజైన బుధవారం ప్రశాంతంగా జరిగింది. ముప్పాళ్ల మండలం మాదల మినహా అన్నిచోట్లా ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 263 హోమ్ ఓట్లు వుండగా 222 మంది ఓటేశారు. 85 ఏళ్ల పైబడి కదలలేని స్థితిలో మంచానికి పరిమితంమైన, పోలింగ్ కేంద్రాల వద్దకు రాలేని వికలాంగులకు ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. 8,9 తేదీల్లో అధికారులు వారి ఇంటికి వెళ్లి బ్యాలెట్ ద్వారా పోలింగ్ నిర్వహిస్తారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ సెక్టార్ అధికారి మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ బృందం హోమ్ ఓటింగ్ విధుల్లో పాల్గొన్నారు. ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీయించారు. సత్తెనపల్లి పట్టణంలో 69 మంది, సత్తెనపల్లి మండలంలో 55, రాజుపాలెం 28, నకరికల్లు 21, ముప్పాళ్ల 49 మంది మొత్తం 222 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలో 85 శాతం పైబడిన వృద్ధులు, 80 శాతానికి పైగా వైకల్యం ఉన్న 47 మందికి హోం ఓటింగ్ ప్రక్రియ చేపట్టినట్లు డిప్యూటీ తహసీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. ఎన్నికల సిబ్బంది వారి ఇంటికి వెళ్లి బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనేలా ఏర్పాటు చేశారన్నారు. బుధవారం సాయంత్రానికి 23 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఈ ప్రక్రియ గురువారమూ కొనసాగుతుందని చెప్పారు.

అగ్నిగుండాలలో ఇంటివద్దే ఓటు వేస్తున్న వృద్ధురాలు

బొల్లా కబ్జా చేసిన భూముల్ని పేదలకు పంచుతాం

మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-ఈపూరు

అధికార దాహంతో భూకబ్జాలకు పాల్పడిన బొల్లా బ్రహ్మనాయుడు భూములను పేదలకు పంపిణీ చేస్తామని ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని దుష్మాన్‌పేట తండాలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైసిపి నాయకులు కోపెల దేవరాజును బినామీగా పెట్టుకొని దుష్మన్‌పేట తండాలో ప్రభుత్వ భూములను బొల్లా కాజేశారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుణ్ణి దూషించారని, కొట్టబోయారని అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఐదెకరాలు కొనుగోలు చేసి మూడు సెంట్లు చొప్పున పేదలకు పంపిణీ చేసి ఎన్టీఆర్ కాలనీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సూపర్‌సిక్స్ పథకాలను వివరించి తనను ఎమ్మెల్యేగా, లావు శ్రీకృష్ణదేవరాయలును నరసరావుపేట ఎంపీగా గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రతిఇంట్లో రెండు ఓట్లను కూటమి అభ్యర్థులకు వేయాలని జీవీ ఆంజనేయులు భార్య లీలావతి కోరారు. వినుకొండ పట్టణం 25వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

వైసిపిని వీడి జనసేనలో చేరిక

పట్టణంలోని కొండకింద ఉప్పరపాలెంకి చెందిన 30 కుటుంబాలు వైసిపిని వీడి జనసేనలో చేరాయి. వెల్లటూరు రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో వీరికి ఆ పార్టీ కండువాలను కప్పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.నాగశ్రీను ఆహ్వానం పలికారు. నియంతృత్వ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు, చంద్రబాబు పాలనను తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాగశ్రీను అన్నారు.

పొన్నూరులో సిపిఐ కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమావేశంలో పాల్గొన్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

దేశ ప్రగతికి ఇండియా వేదిక

ప్రజాశక్తి -పొన్నూరు

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర, దేశ ప్రగతికి తోడ్పడాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. బుధవారం పొన్నూరు సిపిఐ కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోని సహజ వనరులను మోదీ తన సహచరులకు కట్టబెట్టి విధ్వంసానికి అడుగులు వేస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలపై పెనుభారాలు మోపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేందుకు పలు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. దేశ, రాష్ట్రంలోని ప్రజల భవిష్యత్తు బాగుపడాలంటే ఇండియా వేదిక అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయితే కార్మిక, రైతు హక్కులతో పాటు ముస్లిం మైనారిటీ హక్కులను కాలరాస్తారని అన్నారు. దేశంలో మోడీ సర్కార్ ను రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి విధ్వంస ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా సిపిఐ కార్యదర్శి టి.సింగర కొండ, సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పి.సత్యనారా యణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.రంగారెడ్డి, బాపట్ల నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి జె.భాగ్యశ్రీ, పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎ.రామారావు, గేయ రచయిత డి. శ్రీనివాస్, గుంటూరు ఏడు కొండలు, పి.రాజు పాల్గొన్నారు.

మంగళగిరిలో తాగునీటి సమస్య పరిష్కరిస్తా

ప్రజాశక్తి-మంగళగిరి

మాట్లాడుతున్న జేకేఆర్

మంగళగిరి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే వెంటనే మంగళగిరి పట్టణంలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తా నని ఎఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మంగళగిరి నుంచి పోటీ చేస్తున్న జంజనం కోటేశ్వరరావు అన్నారు. బుధవారం సాయంత్రం మంగళగిరి కొత్త బస్టాండ్ సెంటర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్ట ణంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని మహిళలు తమ దృష్టికి తెచ్చారని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కనుక ఈ సమస్యను పరిష్కరిస్తానని ఓటర్లకు చెప్పారు. ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తానని అన్నారు. టిడిపి, వైసిపిలు రాజధాని అంశాన్ని రియల్ ఎస్టేట్ గా చూసి ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. ఆ రెండు పార్టీలు వ్యాపారం చేసుకోవడానికే ఆ విధంగా చేస్తున్నారని విమర్శించారు.

జగన్‌కు ముస్లిం మైనార్టీ సంఘాల మద్దతు

ప్రజాశక్తి -పొన్నూరు

రాష్ట్రంలో మైనార్టీలందరూ వైఎస్ జగన్‌కి ఓటు వేయాలని 50 ముస్లిం మైనార్టీ సంఘాల ప్రతినిధులు విజయవాడలో నిర్వహించిన అత్యవసర సమావేశం తీర్మానించిందని నియోజకవర్గం ముస్లిం మైనార్టీ వైసిపి నేత షేక్ నాజర్ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముస్లింలకు ముఖ్య మంత్రి నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన నేపథ్యంలో వారికి ముస్లింలందరూ మద్దతు పలకాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు తీర్మానాన్ని ఆంధ్రప్రదేలో అన్ని ముస్లిమ్ సంఘాలకు చెందిన ప్రతినిధులు మైనార్టీలలో అవగాహన కల్పిస్తారని నాజర్ తెలిపారు.

నాగమల్లేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నాగమల్లేశ్వరరావు సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-గుంటూరు

యుటిఎఫ్ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు తృతీయ వర్ధంతి కార్యక్రమం బుధవారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా నాగమల్లేశ్వరరావు ఎనలేని సేవలు అందించారని, కరోనా బారిన పడి అకాల మరణం చెందారన్నారు. నాగమల్లేశ్వరరావు సేవలు మరువలేనివన్నారు. విద్యార్థి దశ నుండే అభ్యుదయ భావాలు పుణికి పుచ్చుకొని, సామాజిక సమస్యలపై అనేక పోరాటాలు చేశారన్నారు. ఉపాధ్యాయ ఉద్యమంలో ఆదర్శంగా పనిచేసి, ఎంతో మంది కార్యకర్తలను తీర్చిదిద్దారన్నారు. సామాజిక, రాజకీయ అంశాలను నిరంతరం అధ్యయనం చేస్తూ తోటి వారిని చైతన్యవంతుల్ని చేశారన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు మాట్లాడుతూ నాగమల్లేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని పని చేయటమే ఆయనకు అర్పించే నివాళి అన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.వెంకటేశ్వర్లు, సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, యం.గోవిందయ్య, కె.ప్రేమ్ కుమార్, ఎండి.షకీలాబేగం తదతరులు పాల్గొన్నారు.

ప్రజలను విభజించి పాలిస్తున్నారు : గల్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం ప్రజలను కులాలు వారిగా విభజించి పాలిస్తుందని టిడిపి పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి గల్లా మాధవి విమర్శించారు. నియోజకవర్గంలో ఆమె బుధవారంపలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శ్రీనివాసరావు పేటలో గల్లా మాధవికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. శ్రీనివాసరావు పేటలో ఆరోలైను అచ్చయ్యడాబా సెంటర్‌లో జరిగిన సభలో గళ్ళా మాధవి మాట్లాడుతూ విభజించు పాలించు తరహాలో జగన్ పాలన ఉందని ఆరోపించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు వంగవీటి రాధా మాట్లాడుతూ కాపులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ ఎన్నికల్లో మీరిచ్చే తీర్పు భావి తరాలకు ఉజ్వల భవిష్యత్తు నిస్తుందన్నారు. టిడిపి అభ్యర్థి గళ్ళా మాధవిని గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు మల్లెల రాజేష్ నాయుడు, ఉగ్గిరాల సీతారామయ్య, భీమనాథం భారత్ రెడ్డి,గల్లా రామచంద్రరావు ప్రసంగించారు. అలాగే 49,52 డివిజన్ లలో గళ్ళ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేళాంగిణి నగర్, పొట్టి శ్రీరాములు నగర్ లో జోన్ 5 టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళి, డేగల ప్రభాకర్, మద్దిరాల మ్యాని, కసుకుర్తి హనుమంతరావు, .కార్పొరేటర్ శ్రీవల్లితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వేళంగినగర్‌లో ప్రచారంచేస్తున్న మాధవి

ప్రతిపక్షాల వల్ల పెండింగ్ నిధులు ఆగాయి : మంత్రి రజని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలతో మాట్లాడుతున్న రజని

గత మార్చిలో సిఎం జగన విడుదల చేసిన చేయూత, విద్యా దీవెన, ఈబిసి నేస్తం, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు వైసిపి ప్రభుత్వం రాగానే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి విడదల రజని తెలిపారు. గుంటూరు పశ్చిమలో బుధవారం ఆమె పలు ప్రాం తాల్లో పర్యటించారు. తొలుత తన నివాసానికి వచ్చిన టిడిపి, జనసేన కార్యకర్తలను, నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ వృద్ధులకు ప్రతి నెలా ఒకటో తేదీనే తమ ప్రభుత్వం పింఛన్లు పంచుతుంటే దీన్ని ప్రతిపక్ష పార్టీలు అడ్డుకున్నాయని మండి పడ్డారు. ఆసరా, చేయూత, ఈబిసి నేస్తం,విద్యాదీవెన, ఇన్‌పుట్ సబ్సిడీ లాంటి పథకాల నిధులు కూడా బ్యాంకు ఖాతాల్లో కి జమ కాకుండా అడ్డుకుంటు న్నారని దుమ్మెత్తిపోశారు. మంచిని అడ్డు కోవాలని చూస్తున్న వారికి ప్రజలే ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చ రించారు. అక్క చెల్లెమ్మల ఆగ్రహావేశాల్లో ప్రతిపక్ష పార్టీలు కొట్టుకు పోవడం ఖాయమన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఏడే ఏడు రోజుల్లో అన్ని పథకాల నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామని పేర్కొ న్నారు. సంక్షేమ పథకాలు అమలు చేసే తేదీలు ముందే ప్రకటించి మరీ లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు. చంద్రబాబు నాయుడు ఇప్పుడు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలకు ప్రజల్లో ఆగ్రహావేశాలు మరింత పెరుగుతున్నాయన్నారు. మైనారిటీ నాయకులు మొహ్మాద్ అమీర్, జ్యాస్ వలి ఆధ్వ ర్యంలో టిడిపి నుంచి షేక్ సైసా బాబు, షేక్ ఇస్మాయిల్, షేక్ రఫి, షేక్ నాగుల్‌షరీఫ్, షేక్ సైసా, షేక్ మీర్‌షా, ఇసా జానీ, షేక్ చిన్న సైసా వైసిపిలోచేరారు.

గుంటూరులో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తా : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నందివెలుగు ఆర్‌యూబిని పరిశీలిస్తున్న పెమ్మసాని, నశీర్

గుంటూరులో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తానని, ఆర్‌వోబి,ఆర్‌యూబిల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని టిడిపి లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులో అసంపూర్ణంగా నిలిచిన నందివెలుగు ఆర్‌వోబి, అరండల్‌పేట బ్రిడ్జిని, శ్యామలానగర్ ఆర్ యూబిని ఆయన బుధవారం పరిశీలించారు. పెమ్మసాని మీడియాతో మాట్లాడుతూ 'పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా రహదారుల అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజా జీవనానికి తగ్గ సౌకర్యాలు లేవన్నారు. ట్రాఫిక్ సమస్యలు తీర్చే నాధులు లేరని, పురాతన, నూతన వంతెనల స్థితి గతులు పట్టించు కునే నాయకులు లేరని తెలిపారు. అస్తవ్యస్తంగా మారిన నగర జీవ నంలో ట్రాఫిక్ సమస్యలు కూడా ఒక భాగమయ్యా యని, ఈ పరిస్థితులు మారాలని, టిడిపి ప్రభుత్వం రాగానే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉన్న వంతెనలను, పాత వంతెనల స్థానం కొత్తవాటిని నిర్మిస్తామని తెలిపారు. శ్యామలా నగర్ ఆర్‌యూబి, గుంటూరు-నంది వెలుగు రోడ్డు ఆర్‌వోబి, శంకర్ విలాస్ వద్దగల 75 ఏళ్ల పురాతన వంతెనను వెంటనే నిర్మాణం చేప ట్టేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చిస్తామని తెలిపారు. గుంటూరు తూర్పు టిడిపి అభ్యర్థి నశీర్ అహ్మద్ మాట్లాడుతూ నందివెలుగు ఆర్‌వోబి పనులు గత మూడేళ్లుగా పెండిం గ్‌లో ఉన్నాయని వీటిని వైసిపి ప్రభు త్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు నరకయాతన అనుభ విస్తున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే తొలి ప్రాధాన్యతగా ఈ నిర్మాణాలపై దృష్టిపెడతామన్నారు. డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్లు పోతు రాజు సమత, ఈరంటి హరిబాబు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ పాల్గొన్నారు.

తెనాలిలో సందడి చేసిన 'జబర్దస్త్' ఆది

ప్రజాశక్తి-తెనాలి

జనసేన పార్టీకి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది బుధవారం తెనాలి వచ్చారు. బోస్ రోడ్డులోని పార్టీ కార్యా లయంలో జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ అనుభవం కలిగిన మనోహర్ తన హయాంలో చేసిన అభివృద్ధితో ప్రజల గుండెల్లో నిలిచారని, ఈ ఎన్నికల్లో ఆయన గెలుపు తథ్యమన్నారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, చిరంజీవి ఎంతో మనోహర్ కూడా అంతే నని, అంత ప్రేమాభిమానం కలిగి ఉంటా రన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయానికి వచ్చిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులతో సందడి చేశారు. తెనాలి మండలంలోని కొలకలూరు, ఖాజీపేట గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో కూడా ఆది పాల్గొన్నారు.

పార్టీలో చేరిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్

పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ షబ్బీర్ బుధవారం మనోహర్‌ను కలిసి జనసేనలో చేరారు. ఆయనతో పాటు మాజీ కౌన్సిలర్ మునిపల్లి ప్రసాద్ కూడా జనసేనలో చేరారు. ఇరువురూ గతంలోకాంగ్రెస్ తరఫున కౌన్సిల్‌కు ప్రాతినిధ్యం వహించారు. తదుపరి వైసిపి చేరువైనా, వివిధ కారణాలతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు, ప్రస్తుతం జనసేనలో చేరిన వారిరువురికి మనోహర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

శివాలయంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లే శ్వరస్వామి దేవస్థానంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్యని పురస్కరించుకుని బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ శివాలయంలో ప్రతి నెలలో అమావాస్య తర్వాత వచ్చే ఒక ఆదివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, ఎన్.ప్రసాద్, జె.ఏడుకొండలు, కె.విష్ణుమూర్తి, జి.రామాంజనేయులు, డి.సౌములు, డి.వీరాస్వామి, నాగరాజు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రాల్లో 800 సిసి కెమెరాలు

పల్నాడు జిల్లా ఎస్‌సి జి బిందు మాధవ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 800 సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ నిర్వహించాలనే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని పెదకూరపాడు, గురజాల, మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ సదుపాయం ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక కెమెరా పోలింగ్ కేంద్రంలో, మరో కెమెరా కేంద్రం వెలుపల ఉండి మొత్తం రికార్డు చేస్తాయని పేర్కొన్నారు. దీనికి అదనంగా మరో దశలో భద్రత ఉంటుందని, సిసి కెమెరాలను కంట్రోల్ రూమ్ నుండి నిత్యం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే దగ్గర్లోని క్విక్ రెస్పాన్స్ టీం లేదా రాపిడ్ రెస్పాన్స్ టీంలను సంబంధిత ప్రదేశానికి పంపిస్తామని ఎస్పీ తెలిపారు.

ఇద్దరు సిఐలు, ఎస్‌ఐ బదిలీ : ఎన్నికల కమిషన్ ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాలో ఇద్దరు సిఐలు, ఒక ఎస్‌ఐని బదిలీ చేస్తూ ఎన్నికల కమిషన్ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. మాచర్ల టౌన్ సిఐ పి.శరత్ బాబు, కారంపూడి సిఐ బి.చినమల్లయ్య, వెల్దుర్తి ఎస్‌ఐ వంగా శ్రీహరిని బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చూసింది. వీరి స్థానంలో మరో ముగ్గురు అధికారులను నియమించేందుకు వెంటనే ప్రతిపాదనలు పంపాలని కోరారు. గత ఐదేళ్ల కాలంలో ఎటువంటి ఆరోపణలులేని వారిని ప్రతిపాదించాలని కమిషన్ ఆదేశించింది. వీరు ముగ్గురు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని టిడిపి చేసిన ఫిర్యాదుల మేరకు కమిషన్ వీరిని బదిలీ చేసినట్టు తెలిసింది. మాచర్ల నియోజకవర్గంలో వీరి పనితీరు వివాదస్పందంగా మారింది. కారంపూడి సిఐ చినమల్లయ్య ఇటీవల వివాదస్పద వ్యాఖ్యలు చేయడంపై ఎన్నికల కమిషన్ సీరియస్‌గా పరిగణించింది.

పాలీసెట్‌లో జివిఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు :ఎపి పాలీసెట్ ఫలితాల్లో జివిఆర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు సంస్థ డైరెక్టర్ తురకా వీరయ్య తెలిపారు. కె.శశికిరణ్ 106 మార్కులతో రాష్ట్రస్థాయిలో 724వ ర్యాంకు సాధించాడన్నారు. జి.స్నేహలతారెడ్డి 102 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1020వ ర్యాంకు సాధించారన్నారు. తమ కోచింగ్ సెంటర్ నుండి మొత్తం 55 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 51 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపక బృందానికి డైరెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

మలినేనిలో ప్లేస్‌మెంట్ డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

తల్లిదండ్రులు, విద్యార్థిని అభినందిస్తున్న అద్దంకి శ్రీధర్‌బాబు, పెరుమాళ్లు

పుల్లడిగుంటలోని మలినేని మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో ప్లేస్‌మెంట్ డే (విజయోత్సవ్- 2024) వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చివరి సంవత్సరం ఇంజినీరింగ్ చదువు తున్న విద్యార్థినులకు వివిధ కంపెనీలలో 370కిపైగా ఆఫర్స్ సాధించిన విద్యార్థినుల తల్లిదండ్రు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, టిసిఎస్ వైస్ ప్రెసిడెంట్ ఇ.ఎస్.చక్రవర్తి, బైటెక్స్ సిఇఒ శ్రీచరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళు ప్రణాళికాబద్ధమైన ఉపాధి కల్పన, శిక్షణ వల్ల విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల సహకారం వల్ల విజయం సాధించగలిగారన్నారు. అద్దంకి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఆర్థిక మాంద్యంలో కూడా బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు సాధించటం అభినందనీయం అన్నారు. నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రుల్ని అభినందించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.శ్వేత, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ దేవిరెడ్డి శ్రీనివాసకుమార్, డీన్‌లు డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు తదితరులు అభినందించారు.

ఎర్రబారిన కమ్యూనిస్టుల పురిటి గడ్డ

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సభకు భారీగా హాజరైన ప్రజలు - ఇండియావేదిక అభ్యర్థులను గెలిపిస్తామని నినాదాలు

పుస్తకావిష్కరణలో ఏచూరి తదితరులు

హాజరైన ప్రజలు

మాట్లాడుతున్న పాశం రామారావు

మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న శ్రీనివాస కుమారి

కళాకారుల నృత్యరూపకం

మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్

మాట్లాడుతున్న చిష్టి

మాట్లాడుతున్న జొన్నా శిశశంకరరావు

నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అంటూ మోసం

అచ్చంపేటలో టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ప్రచారం

ప్రజాశక్తి - అచ్చంపేట

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగు తుందని దానిని తరిమి కొట్టాలంటూ టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం అచ్చంపేటలో టిడిపి జనసేన బిజెపి కూటమి ఆధ్వర్యంలో 3000 మందితో ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్, నటుడు శివాజీ, తెలంగాణ నాయకులు నర్సిరెడ్డి ఎంపీ సోదరి రుద్రమదేవి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో సమస్యలపై ఎవరైనా మాట్లాడితే ప్రతిపక్షాలు, వామపక్షాలు, ఉద్యోగులు, పత్రికల గొంతు నొక్కేందుకు చట్టం తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైసీపీ పాలనలో దాడులు చేయించడం ఎదురు తిరిగిన వారిపై కేసులు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అంటూ మోసం చేశారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ లో తీసేసి కార్పొరేషన్లు తీసేసి కుల కార్పోరేషన్లు ఏర్పాటుచేసి నిధులు దారి మళ్ళించారన్నారు. 18 మంది ముఖ్యమంత్రులు రాష్ట్ర అభివృద్ధి కోసం 20 లక్షల కోట్లు అప్పు చేస్తే ఒక్కసారి జగన్ మోహన్ రెడ్డి హయాంలో 8 లక్షల కోట్ల అప్పు తెచ్చిన ఘనత జగన్ అని అన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి అధికారంలో రాగానే అచ్చంపేటలో బైపాస్ రోడ్డు రహదారుల విస్తరణ డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తా నంటూ ప్రవీణ్ హామీ ఇచ్చారు.

వైసిపి గెలిస్తేనే ఇంటింటికీ పెన్షన్

ఎన్నికల ప్రచారంలో నూరి ఫాతిమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే సిఎం జగన్ లక్ష్యమని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 9,11,వ డివిజన్లో చెన్నం వారి వీధిలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి గడపకు మెరుగైన వైద్యం ప్రతి గడపకు ఒకటవ తేదీన పెన్షన్ అందాలంటే మరోసారి వైసిపిని గెలిపించాలని కోరారు. ప్రభుత్వపరంగా పేదల ముగింటకు సచివాలయం, వాలంటీర్ల సేవల ద్వారా అవినీతిరహితంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రజల ముగింటకు పాలన వ్యవస్థను తీసుకువస్తే ఓర్వలేక ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని తెలిపారు. టిడిపి గెలిస్తే పింఛన్లు సరిగారావన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో లోక్‌సభకు కిలారి రోశయ్య,అసెంబ్లీకి తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆనందపేటలో కార్పోరేటర్ అబిద్ కలసి ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వైసిపి నాయకులు రాచమంటి భాస్కర్,గుర్రెడ్డి గణేష్, కుర్ర పున్నారావు, గౌస్ , చెన్నంశెట్టి బాబు,కుంటా బాబు,బాల, తదితరులు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులను ఆదుకుంటాం : ముస్తాఫా

తన నియోజకవర్గంలో ప్రతి పేద బ్రాహ్మణులకి అండగా ఉంటామని, వారికి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే ముస్తఫా తెలిపారు. బుధవారం బ్రాహ్మణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ నూరిపాతిమాను గెలిపించాలని కోరారు. ఆళ్లగడ్డ రాము మరియు నాగరాజు ఆధ్వర్యంలో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ నూరిఫాతిమా మరియు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ బాహ్మణులకు వివిధ సంక్షేమాలు పథకాలను అమలు చేస్తూ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని నూరిఫాతిమా తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ కమిటీ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నారు..